ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న ధీమా వ్యక్తం చేసిన బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తొలి వంద రోజుల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని రాజస్థాన్ లో జరిగిన ఒక బహిరంగ సభలో వెల్లడించారు.
2. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు.
3. కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది.
4. దేశంలో పసికందుల అక్రమ రవాణ కేసును సిబిఐ ఈరోజు చేధించింది.

**PM PUSHKAR**

రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి ఎన్డీఏ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నేత నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి వంద రోజుల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకోగలమని చెప్పారు. రాజస్థాన్ పుష్కర్ లో ఈరోజు జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ వంటిదని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో వేగవంతమైన అభివృద్ధి చిత్రాన్ని ఆవిష్కరించగలమని మోదీ చెప్పారు. విపక్ష కాంగ్రెస్ మ్యానిఫేస్టో అబద్ధాల పుట్ట అని, అందులోని ప్రతి పేజీ దేశాన్ని విభజించేదిగా ఉందని

ఆరోపించారు. నేటి కాంగ్రెస్ సిద్ధాంతాలు, విధానాల కొరతతో బాధపడుతోందని దేశ శ్రేయస్సుకు పాటుపడే సత్తా ఆ పార్టీలో మిగలలేదని అన్నారు. కుటుంబ పాలన సాగించిన కాంగ్రెస్ అవినీతికి పేరుబడ్డదని విమర్శించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని వీరమాతల వల్ల వీర సైనికులు తయారై దేశ సేవలో నిమగ్నమయ్యారని ప్రశంసిస్తూ నేడు దేశంలోని మహిళలు డ్రోన్లను నడుపుతూ, ఇస్రో వంటి అత్యున్నత సంస్థల్లో ప్రాజెక్టులు చేపడుతున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ ఘజియాబాద్ లో రోడ్ షో లో పాల్గొంటున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు.

**NSD**

**PRIME MINISTER SAHARANPUR**

త్వరలో జరగనున్న ఎన్నికలు ప్రభుత్వ ఏర్పాటు గురించి కాక, సంపూర్ణంగా అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా జరుగుతున్నవని సీనియర్ బిజెపి నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. ఈరోజు ఉత్తర ప్రదేశ్, సహరన్ పూర్ లో జరిగిన ఎన్నికల సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. గత ఐదేళ్లలో మన దేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని, అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తోందని చెప్పారు. లౌకికవాదం, సామాజిక న్యాయం ముఖ్యాంశాలుగా తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల పౌరులకు మెరుగైన జీవనాన్ని అందించగలిగామని మోదీ చెప్పారు. ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోందని, గత కొన్ని దశాబ్దాలుగా తమ పార్టీలోకి అనేక మంది కార్యకర్తలుగా చేరుతున్నారని, ప్రజల విశ్వాసాన్ని, ప్రేమను బిజెపి చూరగొంది అనేందుకు ఇది నిదర్శనమని అన్నారు.

**NSD**

**JAIPUR-CONGRESS**

భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. ఈరోజు మధ్యాహ్నం జైపూర్ లో జరిగిన ఒక ఎన్నికల సభలో న్యాయపత్ర పేరిట తమ మ్యానిఫేస్టోను ఆ పార్టీ విడుదల చేసింది. 55 ఏళ్ల

పాటు తమ పార్టీ దేశాభివృద్ధి కోసం శ్రమించిందని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిందని, ఐఐటి, ఐఐఎం వంటి అత్యున్నత స్థాయి సంస్థలను నెలకొల్పిందని చెబుతూ... తాము నిర్మించిన పట్టాలపై ప్రస్తుత బిజెపి ప్రభుత్వం రైళ్లను ప్రారంభించి ఆ విజయాన్ని తమ ఖాతాలోకి వెసుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తాము అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల నుంచి గ్యారెంటీ అనే పదాన్ని బిజెపి వాడుకుంటోందని ఆరోపించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నేత, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధి ప్రసంగిస్తూ... గత పదేళ్ల ప్రభుత్వ నిర్వాకం వల్ల నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం, అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు దేశం కొందరి సొత్తు కాదని, అందరిది అని అన్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి వాద్రా మాట్లాడుతూ.. ఝార్కండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ ను, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను దర్యాప్తు సంస్థలు అరెస్ట్ చేయడాన్ని తప్పుపడుతూ బిజెపి పాలనలో విపక్షాలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**NSD**

**VP- RS OATH**

బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా సహ్ రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన ఐదుగురి చేత రాజ్యసభ సభ్యులుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు. అశోక్ రావ్ శంకర్ రావ్ చవాన్, చున్నిలాల్ గరాసియా బిజెపికి చెందిన వారు కాగా, సుస్మితా దేవ్, మహమ్మద్ నదీముల్ హక్ ఏఐటిసి పార్టీకి చెందినవారు. కాంగ్రెస్ కు చెందిన అనిల్ కుమార్ యాదవ్ మందాడి కూడా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

**NSD**

**CBI INFANT TRAFFICKERS**

దేశంలో పసికందుల అక్రమ రవాణ కేసును సిబిఐ ఈరోజు ఛేధించింది. ఇందుకు సంబంధించి సిబిఐ ఈరోజు ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. పలు ప్రాంతాల నుండి రోజున్నర

నుంచి 15 రోజుల లోపు వయస్సు గల పసి కందులను సిబిఐ రక్షించింది. సోదాల్లో భాగంగా ఐదున్నర లక్షల రూపాయల నగదు, పలు పత్రాలను సిబిఐ స్వాధీనం చేసుకుంది, ఏడుగురిని అదుపులోకి తీసుకుంది. ఫేస్ బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారా వీరు లక్షలాది రూపాయల మేర లావాదేవీలు జరిపారు.

**NSD**

**CONGRESS:**

కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. జనజాతర పేరుతో ప్రస్తుతం జరుగుతున్న ఈ భారీ బహిరంగ సభ కోసం టీపీసీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. AICC అగ్రనాయకులు ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు సహా పలువురు నేతలు సభలో పాల్గొంటున్నారు. ఈ వేదిక పై నుంచి నుంచి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేస్తారు. మహా కూటమి నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఏఐసీసీ రూపొందించిన మ్యానిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. ప చ్చీస్ గ్యారెంటీ' పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్నట్టు రాష్ట్ర పీసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇందులో తెలంగాణకి సంబంధించి 23 అంశాలు ఉన్నా యి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలన విజయాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నారు.

ఎస్ డి పి

**RAJNATH CAMPAIGN**

రక్షణ మంత్రి, సీనియర్ బిజెపి నేత రాజ్ నాథ్ సింగ్ ఈరోజు మధ్యప్రదేశ్ సింగ్రౌలీ లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ... దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని హామీ ఇచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏదో ఒక రాష్ట్రంలో నిత్యం ఉగ్రవాద దాడులు జరుగుతూ

ఉండేవని తమ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలను నిలువరించిందని చెప్పారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు ప్రజల మధ్య విబేధాలను సృష్టిస్తూ అనిశ్చితికి కారణమవుతున్నాయని అన్నారు. తమ పార్టీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు కట్టుబడి వుంది, ఇది పౌరులకు సౌలభ్యాన్ని కలిగించడమే కాక ప్రభుత్వ ఏర్పాటులో అక్రమాలను నిరోధిస్తుందని చెప్పారు.

**NSD**

**KARNATAKA- SITHARAMAN**

కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో నీటి ఎద్దడి సమస్య పట్ల కేంద్ర ఆర్థిక మంత్రి, బిజెపి సీనియర్ నేత నిర్మలా సీతారామన్ ఆందోళన వ్యక్తం చేశారు. నీటి సమస్య ఎదురైనప్పుడు కలుషితమైన నీరు అందుబాటులోకి వచ్చే ప్రమాదం పెరుగుతుందని, గ్లోబల్ సిటి బెంగళూరులో కలరా కేసులు పెరుగుతుండడం పట్ల అప్రమత్తంగా ఉండాలని సీతారామన్ హెచ్చరించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నీటిపారుదల సహా, 20 వేల కోట్ల రూపాయల విలువ గల అనేక అభివృద్ధి పనులను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య నిలిపి వేశారని ఆరోపించారు. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీటిని అందజేసే జల జీవన్ మిషన్ పనులను సైతం సిద్దరామయ్య ప్రభుత్వం అడ్డుకుంటోందని సీతారామన్ అన్నారు.

**NSD**

**NIA ARREST**

పశ్చిమ బెంగాల్ భూపతి నగర్ లో డిసెంబర్ 2022లో జరిగిన బాంబు పేలుడు కేసుకు సంబంధించి జాతీయ పరిశోధనా సంస్థ NIA ఈరోజు ఇద్దరు ప్రధాన నిందుతుల్ని అరెస్ట్ చేసింది. అయితే మిద్నాపూర్ లో వారిని అరెస్ట్ చేసేందుకు వెళ్లినప్పుడు NIA కు తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అదుపు తప్పిన గుంపు NIA అధికారులపై దాడికి దిగడంతో సంస్థకు చెందిన ఒక అధికారి గాయాలపాయ్యారు. సంస్థ అధికార వాహనాన్ని గుంపు ధ్వంసం చేసింది, నిందితుల అరెస్ట్ ను నిరోధించేందుకు ప్రయత్నించింది. సంఘటనకు సంబంధించి NIA స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు నమోదు చేసింది.

**NSD**

**NIA - POLITICAL REACTION**

విపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేసేందుకు బిజెపి ప్రభుత్వం కేంద్రీయ దర్యాప్తు సంస్థలను వాడుకుంటోందని తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఈరోజు రాయ్ గంజ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడుతూ... ఝార్కండ్ నేత హేమంత్ సోరేన్ ను, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కెజ్రీవాల్ ను అరెస్ట్ చేసేందుకు కేంద్రీయ సంస్థలు బిజెపి వినియోగించిందని అన్నారు. నేడు జరిగిన ఎన్ఐఏ అరెస్టులు, రాజకీయ దురుద్దేశ్యంతో చేసినవని ఆరోపించారు.

**NSD**

**SISODIA CUSTODY**

ఢిల్లీ ఎక్సైజ్ సుంకం కుంభకోణానికి సంబంధించి ఆ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో ఈరోజు ఢిల్లీ కోర్టు గడువు పొడిగించింది. ఈ మేరకు రౌజ్ కోర్టుకు చెందిన ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా ఆదేశాలు ఇచ్చారు. ఇదే కేసులో సహ నిందితుడైన ఆప్ మరో నేత సంజయ్ సింగ్కు సుప్రీం కోర్టు ఇటీవల బెయిలు మంజూరు చేసింది.

**NSD**

**JAISHANKAR LAOS**

లావోస్ దేశంలో ఉద్యోగం ఆశతో ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న మన దేశానికి చెందిన 17 మంది కార్మికులను రక్షించామని, వీరంతా స్వదేశానికి తిరిగి వస్తున్నారని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్ తెలిపారు. కార్మికులను సురక్షితంగా తిరిగి దేశానికి పంపించడంలో సహకరించిన లావోస్ లోని భారత దౌత్య కార్యాలయ సిబ్బందికి లావోస్ అధికారులకు జై శంకర్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ధన్యావాదాలు తెలియజేశారు.

**NSD**

**CHHATTISGARH – MAOISTS**

చత్తీస్ గడ్ లోభద్రతా దళాలతో జరిగిన సంఘర్షణలో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతంలోని దొల్లిగూడ అటవీ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో వీరు చనిపోయారు. ఘర్షణ జరిగిన ప్రాంతం నుండి ఒక మిషన్ గన్, ఒక ఏకే-47

రైఫిల్ సహా పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను కనుగొన్నారు.

**NSD**

**HIMANI RANA :: JAIRAJ SSP-I 06.04.2024**

**PM - JAIPUR**

Terming Congress' manifesto as a bundle of lies, Prime Minister and Senior BJP leader Narendra Modi today announced that his third term is not far off and that the BJP government is going to take bigger decisions in the first 100 days against corruption. Mr. Modi was addressing an election meeting this afternoon in Pushkar of Rajasthan. He said that the action that took place in last ten years is a trailer. There is a lot that needs to be done. He termed the Congress manifesto as a bundle of lies and said that each of its pages smells of dividing the nation.

**SB- NARENDRA MODI**

He said that today's Congress has neither principles nor policies left. It seems that Congress has given everything on contract. Such a Congress cannot do any work in the interest of the country. Making a scathing attack on Congress, he said that it is a family based party and on top of that it is an equally corrupt party. He said that the BJP is committed to building a new India. Speaking on his guarantees, he said that Happiness, respect, security and prosperity of women power is Modi's guarantee.

He said that making India a developed nation by 2047, will happen only when the participation of half of the country's population is increased. Mr. Modi said that the shine of Rajasthan in the army is not only because of the brave soldiers with long moustaches, but because of their mothers. The PM said that the one who could never ride a bicycle is today flying a drone in the village. Women are handling big projects for ISRO. India has the highest percentage of women pilots in the world.

**SB- PRIME MINISTER -2**

Mr. Modi said that major changes were started in the country after the government came to power with full majority in 2014. He said that India is building big bridges on the sea. The security of the border is being increased by building tunnels in the mountains. Referring to the previous regime of Congress Government in the state, Mr. Modi said that there was news about paper leaks, mafias and share of loot. After the coming of the BJP government in power, strict action is being taken against paper mafias. He said that the state government has agreed on the Eastern Rajasthan Canal Project (ERCP) which was pending for years within 100 days. ERCP is